నారాయణఖేడ్ జోన్

ఆంధ్రజ్యోతి

మంగళవారం 9-11-2010 మెదక్ 7


# విజ్ఞానాన్ని అందించేందుకు బుక్ బ్యాంకులు

నారాయణఖేడ్, నవంబర్ 8 (ఆన్ లైన్): గ్రామీణ ప్రాంతాలలోని బాలికలలో విజ్ఞానాన్ని పెంపొందింపచేసి బాషాప్రావీణ్యతను ,మరింత అభివృద్ధి చేయించడం కోసం ఎస్కేఎస్, సీఎఫ్‌బీటీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రాంతంలో బుక్‌బ్యాంక్‌లను ప్రారంభిస్తున్నామని సీఎఫ్‌బీటీ డైరెక్టర్‌లు నాన్సీ, సీమా అగర్వాల్‌లు అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మండలం అంత్వార్ సమీపంలోని ఎస్కేఎస్ విద్యా విభాగ కార్యాలయంలో సీతారామారావ్ మెమోరియల్ బుక్‌క్లబ్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో పేదరిక నిర్మూళన కోసం ఎస్కె ఎస్ 1988లో కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. పేదరిక నిర్మూలనతో పాటు విద్యాభివృద్ధి కోసం కూడా ఎస్కేఎస్ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే నారాయణఖేడ్ ప్రాంతంలోని కస్తూర్బా విద్యాలయాలతో పాటు బాలికల పాఠశాలలకు ఒక్కొక్క దానికి రూ. 15వేల విలువ చేసే బుక్స్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రధానంగా బాలికల్లో పుస్తకాల పఠనంపై అవగాహన పెంపొందింపచేయడం బాషాపై పట్టు సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలోని బాలికల వసతి గృహాలకు, బాలసదనం, నారాయణఖేడ్, మనూరు, కంగ్టి, పెద్దశంకరంపేట, సిర్గాపూర్ కస్తూర్బా పాఠశాలలకు ఈ బుక్‌బ్యాంక్‌లను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కేఎస్ విద్యావిభాగ ఇన్‌చార్జ్‌గురుమూర్తి, రాజేష్, దివాకర్, కల్హేర్ ఎంఈవో శ్రీనివాస్, ప్రభులు గుప్త, మహేశ్వర్, సురేఖ, భరత్‌చారీ, సాయిలు, ఇందిరాకులకర్ణి, ఎమ్మార్పీ భూమయ్య, బ్రహ్మం, చారీలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీఎఫ్‌బీటీ డైరెక్టర్ నాన్సీ


మెదక్ వార్త



మంగళవారం 9, నవంబరు 2010 16 పేజీలు


# 'విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తోడ్పడాలి'

**నారాయణఖేడ్, నవంబరు 8, ప్రభాతవార్త:** జిల్లాలోనే మారుమూలన ఉన్న నారాయణఖేడ్ ప్రాంతంలో విద్యాభివృద్ధికై స్వచ్ఛంద సంస్థలు తోడ్పడాలని కల్హేర్ ఎంఇఓ శ్రీనివాస్ అన్నారు.

నారాయణఖేడ్ ఎస్కేఎస్ సిఎఫ్‌బిటి సంస్థ అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథలయాలను ఏరాటు చేసిన సందర్భంగా నిర్వహించిన సమావే శంలో ఆయన




సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధి గురుమూర్తి

ఎస్కేఎస్ చేపట్టిన ఈ కార్య మేనేజర్ గురుమూర్తి, సంస్థ

సాక్షి
మంగళవారం 9-11-2010




## ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు



నారాయణఖేడ్, న్యూస్‌లైన్: ఎస్కేఎస్, సీఎఫ్‌బీటీ సంస్థ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎఫ్‌బీటీ సంస్థ డైరెక్టర్ నాన్సి, సీమ అగర్వాల్, మేనేజర్ గురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కల్హేర్ ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో గ్రంథాలయాలు ఏర్పాటుకు ఎస్కేఎస్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పాఠశాల్లో గ్రంథాలయం ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు గ్రంథాలయాల ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎస్కేఎస్ సిబ్బంది రాజేష్ కుమార్, దివాకర్, శరణప్ప, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

---

సూర్య

మెదక్ 5

# నారాయణఖేడ్
అసెంబ్లీ నియోజకవర్గం



నారాయణఖేడ్ • కంగ్టి • కల్హేర్ • మనూర్ • పెద్దశంకరంపేట మండలాలు

## పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు

నారాయణఖేడ్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా గ్రంథాలయాల ఏర్పాటు చేస్తున్నామని స్వయంకృషి సంఘం సీఎఫ్‌బీటిసంస్థ డైరెక్టర్ నాన్సి, సీమ ఆగర్వాల్ ఎస్కేఎస్ లీడ్ మేనేజర్ గురుమూర్తి సోమవారం తెలిపారు. నారాయణఖేడ్ మండలం అంత్వార్ గ్రామంలో స్వయం కృషి కార్యాలయంలో గ్రంథాలయల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయా పాఠశాలల ప్రదానోపాద్యాయులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హజరైన కల్హేర్ మండల విద్యాదికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటుకు ఎస్కేఎస్ సంస్థ కృషి అభినందనీయమని అన్నారు. ఈ మేరకు తమవంతు సహకారమందిస్తామన్నారు. ఇక్కడ హజరైన ఆయా ఎంపికైన పాఠశాల ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలిచ్చారు. సమావేశంలో సిబ్బంది రాజేష్, శరణప్ప, బ్రహ్మం, తదితరులు ఉన్నారు.

---

ఈనాడు
మెదక్
మంగళవారం 9 నవంబరు 2010 16 పేజీలు

## పాఠశాలల్లో గ్రంథాలయాలు

నారాయణఖేడ్ రూరల్: ఎస్‌కె.ఎస్, సి.ఎఫ్.బి.టి. ంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ డైరెక్టర్లు నాన్సిసీమ అగర్వాల్, లీడ్ మెనేజర్ గురుమూర్తిలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్‌కె.ఎస్ కార్యాలయంలో గ్రంథాలయ ప్రారంభం సందర్భంగా ఎంపిక చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం



మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్